# కర్నూలు | నంద్యాల వార్త

18 నవంబర్ 2022 శుక్రవారం పేజీలు 4


## సాంకేతిక కారణాల వల్ల 60 వాహనాలు బ్రేక్‌డౌన్



**- శ్రీశైలం వెళ్లె భక్తులకు పోలీసుల హెచ్చరిక : జిల్లా ఎస్పీ**
**- కార్తీక మాసం సందర్బంగా 270 మంది పోలీసుల నియామకం**

**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్త:** శ్రీశైలం మహాక్షేత్రం కార్తీకమాసం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 270 మంది పోలీసులను ప్రత్యేకంగా నియమించినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం వెళ్లె వాహనదారుల భక్తులు తమ ఫోర్‌వీలర్ వాహనంతో తప్పనిసరిగా డ్రైవింగ్‌పై అనుభవం ఉన్న డ్రైవర్‌నే వెంటబెట్టుకోవాలని సూచించారు. గత కొద్ది రోజుల నుంచి రామయ్య టర్నింగ్ నుంచి సాక్షిగణపతి వరకు 60 వాహనాలు బ్రేక్ వంటి సాంకేతిక కారణాల వల్ల ఘాట్ సెక్షన్‌లో వాహనాలు నిలిచిపోయాయన్నారు. ఘాట్‌రోడ్డులో వాహనాలు ఓవర్‌టెక్ చేయరాదన్నారు. భక్తులు ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఉంచరాదని పార్కింగ్ ప్రదేశాల్లోమాత్రమే వాహనాలు ఉంచాలన్నారు. కార్తీకమాసం సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఘాట్‌రోడ్డులో జాగ్రత్తగా పయనించాలని సూచించారు. వాహనాలు నిలపడం ద్వారా ట్రాఫిక్‌జామ్ ఉందన్నారు. శ్రీశైలం లోని ఆలయ ప్రాంగణం, సరిపర ప్రాంతాలు, ప్రధాన కూడలిలో వాహనాల పార్కింగ్ వద్ద పోలీసులను విధుల నిర్వహణకు ఏర్పాటు చేశామన్నారు. ఈవారం చివరి వారం కావడంతో భక్తుల రద్దీ అధికంగ ఉంటుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.



# సంపద సృష్టిస్తాం.. రాష్ట్రాన్ని కాపాడతాం..!

- ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసింది నేనే.... కానీ అది కనుమరుగైంది
- జగన్ సమాజాన్ని చెడగొట్టే వ్యక్తి... రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టేశాడు

• వివరాలు 4లో

సంపదను సృష్టించే పార్టీ తెలుగుదేశం పార్టీయేనని, నాకు డబ్బు సంపాదించే మార్గం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం బాగాతెలుసునని టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 'బాదుడేబాదుడు' కార్యక్రమంలో భాగంగా ఆదోని,ఎమ్మిగనూర్ రోడ్ షో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువారం పట్టణంలోని చేకూరి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సంప్రదించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు కె.మీనాక్షినాయుడు, జయనాగేశ్వరరెడ్డి,్యోగిఏలూ ్నఎబీఖుగిగిఖీఇగి, తిక్కారెడ్డి, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు బాబు వెంట ఉన్నారన్నారు. స్థానిక పోలీస్ కంట్రోల్ రూం (వైజీఆర్ సర్కిల్)నందు భారీ జన సందోహం మధ్యలో చంద్రబాబునాయుడు ప్రసంగించారు. ఆదోనిలో భారీగాకర్నాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని విమర్శించారు. అధికార పార్టి నేతలు ఇంత అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఆదోని అన్ని విధాలుగా వెనకబడి ఉందని వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలకు కష్టాలు అదికమయ్యాయన్నారు.

ఆదోనిలీగల్ ఎమ్మిగనూర్, ప్రభాతవార్త :




## తహసీల్దార్ కార్యాలయంలో..
## రికార్డుల మాయాజాలం..!

- నకిలీ ధ్రువపత్రాలతో 9.52 ఎకరాల భూమిని కట్టబెట్టిన వైనం
- లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు సమాచారం
- సమాచార హక్కు చట్టంపై వివరణ కోరగా దుర్భాషలాడిన తహసీల్దార్

**పాణ్యం, నవంబర్17, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డుల మాయాజాలం జరుగుతున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముడుపులు ముట్టజెబితే గానీ పనులు చేయమంటూ రెవెన్యూ అధికారుల పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి ముడుపుల బాగోతానికి ప్రస్తుతం మండలంలో జరిగిన అవినీతే ఇందుకు నిదర్శనం.వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని పిన్నాపురం గ్రామానికి చెందిన చెంచు జయంపు హనుమంతుకు సర్వేనం.283/1లో 4.32 ఎకరాలు, సర్వేనం.284/1లో 5.20 ఎకరాలకు ప్రభుత్వం పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చింది. కానీ 2015 మార్చి 15వ తేదీన జయంపుహనుమంతు మృతిచెందాడు. ఆయన మృతిచెందడంతో అతని పొలంపై అక్రమార్కులు కన్ను వేసి రెవెన్యూ అధికారులకు లక్షలాది రూపాయలు ముట్టజెప్పి పట్టా భూముల రికార్డులు తారుమారు చేసి పాసు పుస్తకాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ రెవెన్యూ అధికారుల మాయాజాలంతో నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరణించిన వ్యక్తి యొక్క భూమిని వారసులు కాని అక్రమ వ్యక్తులకు ఆన్‌లైన్ చేసి పాసు పుస్తకాలు ఇవ్వడం రెవెన్యూ అధికారుల అవినీతికి తార్కాణం. అక్రమ వ్యక్తులకు ఇదే తహసీల్దార్, అధికారులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ నకిలీ ధ్రువపత్రాలను తయారు చేసి భూమిని కట్టబెట్టింది రెవెన్యూ అధికారులే. అసలు వారసులు బయటకు వచ్చేసరికి తాము చేసిన అవినీతి అక్రమాల నుంచి రెవెన్యూ అధికారులు బయట పడడానికి ఈ భూమిపై విచారణ చేస్తున్నామని తెలియజెప్పడం ఏమిటని అసలు వారసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల మాయాజాలం చేస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అసలు వారసులు కోరుతున్నారు. ఈ అవినీతిపై సమాచార హక్కు చట్టం ద్వారా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జునరెడ్డిని వివరణ కోరగా కోపంతో ఊగిపోతూ ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడుతున్నారు. ఇప్పటికైనా ఇక బాధ్యత పదవిలో ఉంటూ రైతులకు, ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన తహసీల్దార్ ఇలా కింది స్థాయికి దిగజారి మాట్లాడడం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు వారసులకు న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాల్సిందే.

## హౌసింగ్ డే నిర్వహించండి

**: జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ర్త్రాష ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్**



కర్నూలు, నవంబర్ 17, ప్రభాతవార్త : ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించి ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలనిరాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం సచివాలయం నుంచి స్పందన, హౌసింగ్, సుస్థిర ప్రగతి లక్ష్యాలు, రీ సర్వే, గడప గడపకు మన ప్రభుత్వం తదితర అంశాల పై జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మండల,మునిసిపల్ స్థాయిలో ప్రతి శనివారం హౌసింగ్ డే లో భాగంగా కనీసం రెండు లేఔట్ లకు వెళ్లి, పురోగతిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు .మండల స్థాయిలో మండల స్పెషల్ ఆఫీసర్, మునిసిపాలిటీ స్థాయిలో మునిసిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ లు, తహసిల్దార్ లు, హౌసింగ్,పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, విద్యుత్ శాఖల ఏ ఈ లు, సచివాలయ సిబ్బంది లేఔట్ ల విజిట్ కు వెళ్లాలని ఆదేశించారు. సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధన కు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.. ఇందులో భాగంగా 5 ఏళ్ల లోపు చిన్న పిల్లలు, 10 -19 లోపు బాలికలు, గర్భవతుల్లో రక్త హీనత, పోషకాహార లోపం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు..పిల్లల్లో రక్తహీనత పోషకాహార లోపంతో 8 సుస్థిరమైన లక్ష్యాలను ప్రభుత్వం నిర్ణయించిందని, వాటిల్లో అనీమియా, మాల్ న్యూట్రిషన్, స్కూల్ డ్రాప్ అవుట్స్, పాఠశాలల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పై ప్రభుత్వం సుస్థిరమైన లక్ష్యాలను అమలు చేస్తోందన్నారు. వీటికి సంబంధించి మహిళా పోలీసులు, సంక్షేమ సహాయకులు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు పంచాయతీ కార్యదర్శులు/వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు శిక్షణ పొందిన వాలంటీర్లకు అవసరమైన శిక్షణలు అందిస్తున్నామన్నారు. 92.7% వాలంటీర్లకు శిక్షణ పూర్తయిందన్నారు....సుస్థిర ప్రగతి లక్ష్యాలకు సంబంధించి ఇంటింటి సర్వే శుక్రవారం లోపు పూర్తి చేయాలన్నారు .గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రాధాన్యత కలిగిన పనుల పురోగతిని వారానికి ఒకసారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

**- రూ.5 కోట్లతో జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఓపి బ్లాక్ ప్రారంభం**



**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలందరికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా సర్వజన ప్రభుత్వాసుపత్రిలో రూ.5 కోట్లతో నిర్మించిన ఓపి బ్లాక్‌ను ఇన్‌చార్జ్ మంత్రి, డిప్యూటి సిఎం అంజద్‌బాషా, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, ఎమ్మెల్యే రవిచంద్ర కిశోర్‌రెడ్డి, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌లు ప్రారంభించారు. గురువారం నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన ్‌మోహన్‌రెడ్డి అధ్వర్యంలో అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు తీస్తుందన్నారు. విద్య, వైద్య వ్యవసా యానికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విప్లవాత్మక మైన మార్పుల ద్వారా నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలలు, ప్రభుత్వాసుపత్రులు రూపురేఖలు మారాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాట వేస్తు ప్రభుత్వాసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో ఎన్నో కార్య క్రమాలు చేపడుతున్నామన్నారు. పాత ఆసుపత్రిని రీ మోడల్‌చేసి అక్కడ కూడ వైద్యానికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆపరేషన్ థియేటర్లను త్వరలో ప్రారంభిస్తున్నారు. రూ.70 లక్షలతో వార్డు లను ఆధునీకరించామని, డైస్‌పిల్లింగ్ ప్రారంభించా మని ఆసుపత్రి నందు 70 టాయిలెట్స్ ఆధునీకరిం చామన్నారు. ఎన్నో దశాబ్దాల కల మెడికల్ కళాశాల సంవత్సరం లోపల పూర్తిచేసి అడ్మిషన్లు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి,ముస్లిం మైనార్టీ సలహాదారుడు అబిబుల్లా, జడ్పీ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, మున్సిపల్ చైర మ్‌న్ మాబున్నిసా, ఆసుపత్రి సూపరింటెండెంట్ విఎంవిఆర్‌వి ప్రసాద్ రావు, రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా. రవికృష్ణ, రాష్ట్ర దృశ్యకలల డైరెక్టరు సునీతా అమృతరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు డా.శశికళారెడ్డి, బెస్త సంఘం డైరెక్టరు చంద్రశేఖర్, వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్, వైసీపీ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు పాల్గొనా న్నరు.

## కెసికెనాల్, తెలుగుగంగ కాల్వలకు వచ్చే ఏడాది ఏప్రిల్ 15 వరకు నీటి సరఫరా

**- నీరుపారుదల సలహామండలిలో మంత్రులు, ఎమ్మెల్యేల తీర్మాణం**



**నంద్యాల విద్య, నవంబరు 17, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వం రబీపంట కాలానికి రైతుల పంటల మేలుకోసం కెసికెనాల్ తెలుగుగంగ కాల్వలకు వచ్చే ఏడాది ఏప్రిల్ 15 వరకునీటి సరఫరా చేసేందుకు తీర్మానించినట్లు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధ్యర్యంలో నీటిపారుదల సలహామండలి సమావేశం జరిగింది. సమావేశంలో జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ విఫ్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, తోగూరు ఆర్థర్, మార్క్‌ఫెడ్‌చైర్మన్ పిపి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయమండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కర్నూలు జాయింట్ కలెక్టరు రామసుందర్‌రెడ్డి, ఐడిసి చైర్మన్ గిరిజమ్మ, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈసందర ్భంగ మంత్రి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల శ్రీశైలం ప్రాజెక్టు, వెలుగోడు బ్యాలె ్సింగ్ రిజర్వాయర్‌లో నీరు సమృద్ధిగా ఉన్నందున ఎమ్మెల్యేల అభ్యర్థన మేరకు రబీలో ఏప్రిల్ 15 వరకు నీటిని సరఫరా చేస్తామన్నారు. వచ్చే ఐఎబి సమావేశానికి చీఫ్ ఇంజనీరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు సూచించారు. సమావేశంలో ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మున్సిల్ చైర్మన్ మాబున్నిసా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నల్లమల కొండను..
## తవ్వేస్తున్న అక్రమదారులు

- అనుమతులు లేకుండా కొండను కొల్లగోడుతున్నారు.
- అధికారపార్టీ నాయకుల హాల్‌చల్

**బండిఆత్మకూరు, నవంబరు 17, ప్రభాతవార్త:** అందాలకు కనువిందు చేసే నల్లమల అడవులు అక్రమార్కులకు అడ్డాగా మారింది. బండిఆత్మకూరు మండల పరిధిలోని నారాయణపురం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో అడవిని అనుకొని ఉన్న తెలుగుగంగ ప్రధాన కాల్వ పక్కన మట్టిదందా కొనసాగుతుంది. రోజుకు వంద టిప్పుల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారంటే అక్రమార్కులు ఎంత బరితెగించారో అర్థమవుతుంది. కొండను తవ్వుతూ మట్టిని యద్దేచ్ఛగా అమ్ముకుంటున్నారన్న అరోపణలు ఎదుర్కొంటున్నారు. నల్లమల కొండలో అనుమతులు లేకుండా ఏవరు మట్టిని తరలించకూడదు అనే నిబంధనలు అబాసుపాలు అవుతున్నాయి. వైసీపీ నాయకులు హస్తముందన్న అరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ విఆర్వోను, మండల తహశీల్దార్‌ను మీరు ఏవరికైనా మట్టితోలుకోవడానికి అధికారికంగా అనుమతి ఇచ్చారా అంటు ప్రభాతవార్త ప్రశ్నించగా మేము ఏవరికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని వివరణ ఇచా ్చరు. నల్లమల అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాల్లో మట్టిదందా కొనసాగుతూనే ఉంది. ఫారెస్టు అధికారులు, రెవిన్యూ అధికారులు ఏవరు పటి ్టంచుకున్న పాపాన పోలేదు.జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ మండలంలో రోజుకు వందల ట్రాక్టర్ల మట్టి దందా కొనసాగుతుండడం విశేషం. జిల్లా కలెక్టరు చొరవతీసుకొని ఈమట్టిదందాను అపి అటవీ ప్రాంతాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# విద్యా ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమించాలి

**ఓర్వకల్, నవంబర్16, ప్రభాతవార్త ;** దేశంలో ఉండే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని మోడల్ స్కూల్‌లో ఛలో ఢిల్లీ కార్యక్రమం, గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. దాదాపు 8 సంవత్సరాలు గడిచినా ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించకపోగా, వారిని బజ్జీలు, హోటళ్లు పెట్టుకొని జీవనం సాగించమని చెప్పి హేళన చేయడం సమంజసం కాదన్నారు. భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్‌ను చట్టం చేసి దేశంలో ఉండేటువంటి నిరుద్యోగులు అందరికీ కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. విద్యారంగాన్ని మరింత అజ్ఞానంలోకి నెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని ఆగమేఘాల మీద తీసుకొచ్చి దానిని అమలు చేసి విద్యార్థుల మెదళ్లను మరింత చీకట్లోకి నెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఈనెల 25న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుధాకర్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రవితేజ, కళ్యాణ్, ఉపేంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థపదార్థాల వల్ల బహుళ ప్రయోజనాలు

**కలుగొట్ల(కోవెలకుంట్ల) నవంబరు 16,ప్రభాతవార్త :** కేంద్రము ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేసిన చెత్త సంపద కేంద్రములో తయారు చేసే వ్యర్థపదార్థాల వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని డిపిఓ.శ్రీనివాసరావు చెప్పారు.బుదవారము కోవెలకుంట్ల మండల పరిదిలోని కలుగొట్ల గ్రామంలో నిర్మించిన చెత్త సంపద కేంద్రమును డిపిఓ శ్రీనివాసులు తనికీ చేశారు. ఈసందర్భముగా అయన అక్కడ పొడిచెత్త, తడిచెత్త సేకరించే బ్రాండు అంబాజిటర్లతో మాట్లాడారు.వ అనంతరము అయన మాట్లాడుతూ ఈ చెత్త సంపద కేంద్రము వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. ఈ తడిపొడి వ్యర్థపదార్థాలతో రైతుకలు ఉపయోగ పడే ఎరువులు తయారు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా రసాయ మందు వాడటముతో అంతా కలుషతము అవుతున్నదని చెప్పారు. అందుకే వ్యర్థపదార్థాలు వాన పాములతో తయారు చేసిన వర్మికంపోస్టు పదార్థాలను వాడి రైతులు లాబాలు అర్జించాలని చెప్పారు. ఈయన వెంట ఈఓపిర్డి రాదిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వేలో మానవ అక్రమ రవాణాకు చర్యలు

**నంద్యాల విద్య, నవంబరు 16, ప్రభాతవార్తః** రైల్వేలో మానవ అక్రమరవాణాకు వ్యతిరేకంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్న రైల్వే ఇన్‌స్పెక్టర్ బాస్కర్ పేర్కొన్నారు. బుధవారం రైల్వేస్టేషన్ పరిధిలో స్టేషన్ మాస్టర్ వహిద్‌తో కలిసి పోలీసు అధికారులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైల్వేలో ఆర్పీఎఫ్ సాదించిన విజయాలను వివరించారు. రైల్వేలో ప్రయాణించేవారి భద్రత కోసం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఎహెచ్‌టియు, ఆర్పీఎఫ్ దళాలతో నంద్యాల్లో ఉమ్మడి కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. నంద్యాల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ డేస్కు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో రైల్వే ప్రాంగణంలో హెల్ప్‌లైన్ నంబరు 139, చైల్డ్ హెల్ప్‌లైన్ నం.1098పై అవగాహన కల్పించారు. ఉమ్మడి లక్ష్యంతో పనిచేసి రైల్వేలో మానవ అక్రమ రవాణి నివారణకు చర్యలు చేపడతామని తెలిపారు. మధుసూధాకర్, పద్మ, సుంకన్న, తిరుపతిరావు, జనార్థన్‌రెడ్డితో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## 27న టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ల థీయరి పరీక్షలకు

**కర్నూలు విద్య, నవంబరు 16, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల సంచాలకులు అదేశాల మేరకు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ల లోయర్ గ్రేడ్ థీయరి పరీక్షలు ఈనెల 27వ తేదిన 11 నుంచి 4.30 గంటల నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి తెలిపారు. టెక్నికల్ పరీక్షలు ఐదు జిల్లాలైన విశాఖపట్నం, తూర్పుగోదావరి, కాకినాడ, గుంటూరు, కడప, అనంతపురం జిల్లాలో నిర్వహించబడును. ఈనెల 17 నుంచి బిఎస్సీ.ఎపీ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వం జారీచేసిన గుర్తింపుకార్డులను పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటర్‌ఐడి, అధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఏదోఒక గుర్తింపుకార్డును పరీక్షకు హాజరయ్యేవారు తీసుకుపోవాలని ఆయన కోరారు. పరీక్షల్లో మూడు పేపర్లు ఉంటాయి. ఎడ్యూకేషనల్ సైకాజి, సూ కల్ అడ్మినిస్ట్రేషన్, జనరల్ మేథడాప్ టీచింగ్, స్పెషల్ మేథడ్‌అఫ్ సబ్జెక్టులలో పరీక్షలు రాయాలని ఆయన తెలిపారు.

## కార్తీకమాస వనభోజనానికి తరలిరండి

**వెల్దుర్తి,నవంబర్16,ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా వెల్దుర్తి మండల మదాసి మదారి కురువల వనభోజన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక వనభోజనానికి వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల నుంచి కుటుంబసమేతంగా తరలిరావాలని మదాసి మదారి కురువ సంఘం మండల అధ్యక్ష,గౌరవ అధ్యక్షులు డిష్‌శివ,రాజశేఖర్‌లు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఈనెల 22న బ్రహ్మగుండం క్షేత్రంలో గల ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో వనభోజన కార్యక్రమం ఉందన్నారు.ముందుగా బ్రహ్మేశ్వరస్వామికి,ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు.ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

## పత్తికొండకు తరలిన తెదేపా నాయకులు

**వెల్దుర్తి,నవంబర్16,ప్రభాతవార్త:** తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో పత్తికొండ ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు అధ్యక్షతన నిర్వహించే బాదుడు-బాదుడు కార్యక్రమానికి వెల్దుర్తి మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం తెదేపా నాయకులు,కార్యకర్తలు దాదాపు 150 వాహనాల్లో పత్తికొండకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా బలరాంగౌడ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాబోవు రోజుల్లో మనందరికి మంచి రోజులు రావాలంటే బాబు రావాలన్నారు.మనమంతా చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,మాజీ సర్పంచ్ సూదేపల్లి జయరాముడు,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు వీరభద్రుడు,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,బజారు,ఐజయ్య,చిన్నగోపాల్‌గౌడ్,రత్నాపల్లి క్రిష్ణారెడ్డి,ఆనంద్,అల్లుగుండు శివ,బాలమద్ది,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో మంది త్యాగఫలాలే గ్రంథాలయాల ఏర్పాటు

**బేతంచెర్ల,నవంబర్16,ప్రభాతవార్త:** ఎంతో మంది ప్రముఖులు త్యాగాలు చేయడం వల్లే నేడు గ్రంథాలయాలు ఏర్పడ్డాయని మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ అన్నారు.బుధవారం గ్రంథాలయాధికారి మధుశేఖర్ ఆధ్వర్యంలో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషిచేసిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.మొట్టమొదటిగా గ్రంథాలయాలు ప్రారంభంకావడానికి వారి పడిన శ్రమను ఎదుర్కొన్న ఇబ్బందులను విద్యార్థులకు ఎంఈవో సోమశేఖర్ వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## 44 మద్యం బాటిళ్లు స్వాధీనం

– నలుగురి పై కేసు నమోదు

**బేతంచెర్ల,నవంబర్16,ప్రభాతవార్త:** మండలంలోని ముద్దవరం,మర్రికుంట,బుగ్గానపల్లె గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయిస్తున్న నలుగురిని బుధవారం అరెస్ట్‌చేసి 44 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ప్రీతమ్‌రెడ్డి తెలిపారు.ముద్దవరం గ్రామంలో యనకండ్ల మద్దయ్య,గొల్ల చిన్న ఆనంద్‌లు అక్రమ మద్యాన్ని విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడిచేసి వారి వద్ద నుండి 22 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.మర్రికుంట గ్రామంలో పుసులూరు నడిపి తిమ్మయ్య అనే వ్యక్తి మద్యం వి క్రయిస్తున్నాడన్న సమాచారంతో అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు.బుగ్గానిపల్లెలో టి.గురువయ్య అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారంతో దాడిచేసి అతని వద్ద నుండి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎం.వి.రమణ తెలిపారు.

## మూడు రాజధానులపై వైసీపీ ర్యాలీ

**కోడుమూరు, నవంబర్ 16 ప్రభాతవార్త ః** ఒకే రాజధాని వద్దు మూడు రాజధానులే కావలంటూ కోడుమూరులో బుధవారం కోడుమూరు వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండు నుంచి కొత్త బస్టాండు వరకు రాల్యీ నిర్వహించారు. ర్యాలీలో కర్నూలులో న్యాయ స్థానం ఏర్పాటు చేయాలి,ఒక్క రాజధాని వద్దు, మూడు రాజధానులు ముద్దు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక సోమప్ప సర్కిల్‌లో దగ్గర వైసీపీ నాయకులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు అద్దుగుల రాజశేఖరరెడ్డి, లాయర్ ప్రభాకర్లు మాట్లాడుతూ వికేంద్రీకరణ చేస్తేనే రాష్ట్రంలో ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు అద్దుగుల ప్రతాపరెడ్డి, అమడగుంట్ల భీమేశ్వరరెడ్డి,మోదీన్, ఏకాంబరం, వెంకటేశ్వర్లు, బలరామ్ పాల్గొన్నారు.

## ఒకే రాజధాని వద్దు అంటూ గూడూరులో ర్యాలీ

**గూడూరు, నవంబర్ 16 ప్రభాతవార్త ః** రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం గూడూరులో వైసీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ నుంచి పట్టణ పురవీధుల గుండా వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వికేంద్రీకరణే ముద్దు, కర్నూలుకు న్యాయ స్థానం ఏర్పాటు చేయాలనంటూ వైకాపా శ్రేణులు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ అస్లాం,లక్ష్మన్న,పట్టణ కన్వీనర్ ఆవేలు,కౌన్సిలర్లు ఖలీల్ భాష,నంద కిశోర్,టీచర్ కిశోర్,కలాంభాష,కుమార్, మద్దిలేటి,విజయుడు,బజారీ,కో ఆప్షన్ సభ్యుడు మదార్సా,వైకాపా నాయకులు ప్రవీణ్,పాములశివ,సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరు నుంచి తరలి వెళ్లిన టీడీపీ నాయకులు

**గూడూరు, నవంబర్ 16 ప్రభాతవార్త ః** కోడుమూరులో తలపెట్టిన బాదుడే బాదుడు కార్యక్రమానికి టీడీపీ అధినేత, జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు రోడ్ షోకు వస్తున్న ఈ పర్యటనకు బుధవారం గూడూరు నుంచి భారీగా టీడీపీ నాయకులు తరలివెళ్లారు. ఈపర్యటనలో దండు సుందర్‌రాజు నాయకత్వంలో భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కోడుమూరుకు వెళ్లారు. ఈ పర్యటనకు వెళ్లిన వారిలో టీడీపీ నాయకులు నాగప్ప యాదవ్,తులసీ క్రిష్ణ,టీచర్ నాగరాజు,సులేమాన్, తిమోతీ,క్రిష్ణ,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## 40 ప్యాకెట్ల రేషన్ బియ్యం స్వాధీనం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 16, ప్రభాతవార్తః**

రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన, అమ్మినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పలుమార్లు చెప్పినప్పటికి బియ్యం రవాణాచేసే అక్రమదారుల చెవికెక్కకపోవడం విశేషం. వివరాల మేరకు నంద్యాల పట్టణ వన్‌టౌన్ ఏరియాలో ఉన్న తెలుగుపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన 40 ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో పలుచోట్ల అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచడంతో పాటు వాటిని పిండిచేసి ప్యాకెట్లగా అమ్ముతుండడంతో పోలీస్‌శాఖ ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా వన్‌టౌన్ సిఐ అదేశాల మేరకు ఎస్ఐ సుబ్బరామిరెడ్డి, సిబ్బంది దాడిచేసి రేషన్‌బియ్యాన్ని సా ్వధీనం చేసుకున్నారు. నిందితులు, అక్రమదారులు పారిపోయారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఓర్వకల్, నవంబర్16, ప్రభాతవార్త ;** నన్నూరు శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారంనాడు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న మహానీయులను స్మరించుకునే కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి హనుమానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ప్రజల విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గ్రంథాలయాల అవసరాన్ని ఆనాడే గుర్తించి ఉద్యమం చేపట్టిన డాక్టర్ అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్.రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఉద్యమస్ఫూర్తిని కొనియాడారు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పాఠకులు ఖాజాబాషా, గోపాల్‌రెడ్డి, గోవిందు, ఎంపీపీ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయలసీమ సత్యాగ్రహం దీక్ష విజయవంతం

శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలోనే రాజధాని

**కర్నూలు విద్య, నవంబరు 16, ప్రభాతవార్తః** విజయవాడలో జరిగిన రాయలసీమ సత్యాగ్రహం దీక్షలో బుధవారం ఆర్‌విఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర భంగా ఆర్‌విఎస్ రాష్ట్ర కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ రాయలసీమ ప్రజాసంఘాల సమన్వయ వేదిక కన్వీనర్ బొజ్జా దశరథరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సందర భంగా శ్రీబాగ్ ఒప్పందంలోని అంశాలు అమలు చేయాలని కోరుతూ విజయవాడలో ధర్నాచక్ వద్ద పెద్ద ఎత్తున రాయలసీమ సత్యాగ్రహం చేయడం జరిగిందన్నారు. రాయలసీమ నాలుగు ఉమ్మడి జిల్లాల నుండి రైతులు, విద్యార్థులు, ఉద్యమ యువనాయకులు పాల్గొన్నారు. శ్రీబాగ్ ఒప్పందంలో మూడు రాజధానుల ప్రస్తావన లేదని వైసీపీ ప్రభుత్వం రాయలసీమను మరోసారి మోసం చేయడానికి ఎత్తుగడ అన్నారు. అభివృద్ధి వీకేంద్రికరణ అన్నప్పుడు కృష్ణ, తుంగభద్ర నదులలో నీళ్ల వికేంద్రీకరణ చేసి రాయలసీమకు ఇవ్వగలరా అని సూటిప్రశ్నవేశారు. శ్రీబాగ్‌లోని పూర్తి అంశాలు రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌విఎస్ నాయకులు రవి, కిరణ్, శివారెడ్డి, కార్తీక్, దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్నా కాలువలు శుభ్రం చేయడం లేదు

**కర్నూలు మున్సిపాలిటి, నవంబరు 16, ప్రభాతవార్తః** నగరంలోని బుధవారపేట 15వ వార్డు నందు నెలలు గడుస్తున్నా కాల్వలు శుభ్రం చేయడం లేదని సిపిఎం నగర కమిటీ సభ్యులు కె రామకృష్ణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు మాత్రం వాలంటీర్‌తో చెత్త పన్ను, ఇంటిపన్నులు రెగ్యులర్‌గా వసూలుచేస్తున్నారు. కానీ కాలువలు శుభ్రం చేయకుండా దోమలు విపరీతంగా పెరిగిపోయి దోమలబారిన పిల్లలు, వృద్దులు అంటురోగాల భారీన పడుతున్నారు. చాల సార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రజల పట్ల బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాగడానికి మంచినీటిని కూడ స క్రమంగా విడుదల చేయడం లేదని విమర్శించారు. మున్సిపల్ అధికారులకు ప్రజల సమస్యలు పట్టడడం లేదన్నారు. కార్యక్రమంలోనాయకులు బి లక్ష్మన్న, బి పద్మావతీ, ఆర్ కృష్ణ, సుధాకర్, బి మద్దిలేటి, పి మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిజాబు కార్డుకు అధార్ సీడింగ్ తప్పనిసరి

**బండిఆత్మకూరు, నవంబరు 16, ప్రభాతవార్తః** ఉపాధి హామి పథకంలో పేర్లు నమోదుచేసుకున్న ప్రతిఒక్క జాబుకార్డు సభ్యులకు అధార్ షిడింగ్ తప్పనిసరి అని ఉపాధిహామి పథకం ఎపిడి బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో లెబర్ బడ్జెట్ ఎన్ఎంఎంఎస్ క్యాప్సర్ చేసే విధానం, అధార్ సీడింగ్ పెండింగ్ వివరాలు హౌసింగ్ 90 రోజుల పనిదినాల గురించి ఉపాధి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ ఉన్న గ్రామ క్షేతసహాయకులను గడువు పూర్తిలోగ పూర్తిచేయాలని అదేశించారు. మండలంలో జరుగుతున్న అవెన్యూ ప్లాంటేషన్, పండ్లతోటల పెంపకం గురించి అయా గ్రామాల టెక్నికల్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎపిఓ వసుధ, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంటు సుబ్బారెడ్డి, సబ్బయ్య, కంప్యూటర్ అపరేటరులు అన్ని గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసుపత్రి తనిఖీ

**కర్నూలు క్రైం, నవంబరు 16, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు రాష్ట్ర సమాచారహక్కు కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి సందర్శించి అనంతరం ఆసుపత్రి యందు ఆర్‌టిఐ కేసెస్ గురించి అరా తీసినట్లు ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఏ డిపార్టుమెంట్ల మీద కేసులు వస్తున్నాయి అనే దాని మీద అరాతీశారు. అనంతరం సిబ ్బంది చెప్పిన వివరాల ప్రకారం సదరం, మెడికల్ రికార్డు సెక్షన్, జి1 మీద ఆర్‌టిఐ కేసెస్ వస్తుంటాయని తెలిపారు. ఆర్‌టిఐ కేసెస్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆసుపత్రి సంబంధిత సిబ్బందికి సూచించారు. కార్యక్రమానికి డిఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు, అసుపత్రి డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమానలిని హాస్పటల్ అడ్మినిస్టేటర్స్ డా.శివబల నగంజన్, డా.కిరణ్, సీయర్ సహాయకులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్స్ వ్యక్తులను ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదు

**కర్నూలు న్యూసిటి,నవంబరు 16,ప్రభాతవార్తః** ఫిట్స్‌పై ప్రజల్లో ఇప్పటికే అపోహాలున్నాయి. వీటితో బాధపడేవారిని అన్ని పనులకు దూరంగా ఉంచుతున్నారు. వైద్య విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది. ఫిట్స్ నియంత్రణకు ఎన్నో మందులు అందుబాటులో ఉన్నాయి. ఫిట్స్‌ను గుర్తించడమే కీలకమని వారిని ప్రత్యేక దృష్టితో చూడాల్సిన అవసరం లేదని న్యూరో కన్సల్టెంట్ డా.నిశాంత్‌రెడ్డి తెలిపారు. పురుషులైన, స్త్రీలైనా పెళ్లిలు చేసుకోవచ్చని మందులు వాడితే కంట్రోల్‌లోఉంటుందన్నారు. ఫిట్స్ వచ్చిన వారికి చాల మంది ఇఇజి పరీక్ష చేస్తారు. ఎంఆర్ఐ స్కాన్ తప్పనిసరి ఫిట్స్‌రోగులందరికి చేసే ఎంఆర్ఐ చేయకూడదన్నారు.60మందికి మందులతో 40మందికి శస్త్రచికిత్సతో నయం చేయాలన్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణ ఘన నివాళులు

**హొళగుంద,నవంబరు 16,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో తెలుగు సినీ ప్రేక్షకుల అభిమాన హీరో సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణకు అభిమానులు స్థానిక బస్టాండ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పద్మభూషణ్ అవార్డును సూపర్‌స్టార్ కృష్ణ అందుకున్నారన్నారు. తెలుగు సినీ పరిశ్రమ ఒక మంచి నటుడుని కోల్పోయిందన్నారు. 1971లో ఇళ్లు-ఇల్లాలు సినిమా పాట నల్లమల్ల అడవిలో చిత్రీకరించారన్నారు. దేవుడు చేసిన మనుషులు నంద్యాలలోని నేషనల్ టాకీసులో 100రోజులు ఆడిందని 100రోజుల ఫంక్షన్‌కు కృష్ణ హాజరయ్యారని తెలిపారు. 1984లో కాంగ్రెస్ తరుపున నంద్యాలలో ఎన్నికల ప్రచారం చేశారన్నారు. అనంతరం సూపర్‌స్టార్ కృష్ణ ఆత్మకు శాంతి కలగాలని అభిమానులు 2ని॥లు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌స్టార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనఖీ చేసిన ఏఓ

**నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:** మండలంలోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయశాఖ అధికారిణి బి.శ్రావణి అకస్మిక తనిఖీలు చేశారు. స్టాక్ బోర్డులో సూచించిన వివరాల మేరకు రికార్డులను పరిశీలించారు. దుకాణ అనుమతి పత్రాలు, స్టాక్, సేల్ రిజిష్టర్లను, సోర్స్ సర్టిఫికెట్లను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఇమామేక్టిన్, బెంజోయేట్,ఫ్లోనీకామిడ్, శ్యాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపుతున్నామని తెలిపారు. పెస్టిసైడ్‌స మందులకు సంభంధించి 187హెచ్‌యూరియా 9.27 యం.టి. 123హెచ్ ఎరువులను శ్రీనివాస ట్రేడర్స్ దుకాణం నందు స్టాప్‌సేల్స్ ఇవ్వడం జరిగిందని ఏఓ తెలిపారు.

## మానవసేవే మాధవసేవ..

**హొళగుంద,నవంబరు 16,ప్రభాతవార్త :** మానవసేవే..మాధవసేవ..ఎల్లార్తి దర్గా నిర్వాహకులు మల్లికార్జున అన్నారు. ఎల్లార్తి గ్రామంలో ఈశ్వర దేవాలయ పూజారి పరమేశ్వర స్వామికి ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న దర్గా నిర్వాహకులు మల్లికార్జున తనవంతు సాయంగా రూ.10వేలను ఆలయ పూజారి పరమేశ్వర స్వామికి అందచేశారు. అలాగే ఆపదలో ఉన్న వారికి తనవంతు సహాయం చేసే ధర్మం ఉందన్నారు. పేదరికంతో కష్టాల్లో ఉన్న వారికి తనవంతుగా సహాయం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. ఆ భగవంతుడు తనకిచ్చిన దాంట్లో కొంత ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ఉపయోగిస్తానన్నారు.

## ఘనంగా శ్రీ రఘునందన తీర్థుల మధ్యారాధన వేడుకలు

**మంత్రాలయం,నవంబర్ 16,ప్రభాతవార్త:** కర్ణాటకలోరి హంపి పట్టణంలో వెలసిన శ్రీ రఘునందన తీర్థుల మధ్యారాధన వేడుకలు మంత్రాలయం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి రఘునందన తీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి మంగళ హారతులిచ్చారు.శ్రీమఠం పండితులచే భక్తులకు ప్రవచనాలు అందించారు.అదేవిధంగా విద్వాత్‌ఘోష్టి నిర్వహించారు.ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## శ్రీభాగ్ ఒప్పందం అమలు చేయాలి

**పత్తికొండ,నవంబరు 16,ప్రభాతవార్త :** శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని జెఏసి ఆధ్వర్యంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొని మాట్లాడారు. వైసిపి ఆధ్వర్యంలో ప్రదర్శనగా వచ్చిన కార్యకర్తలు కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని,న్యాయ రాజధానిని వ్యతిరేకిస్తున్న చంద్రబాబు గోబ్యాక్‌గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నేతలు,న్యాయవాదులు,ఉద్యోగ సంఘాల నేతలు,పెన్షనర్లు పాల్గొని ఉద్యమ ప్రణాళికపై చర్చించారు.

## సమాజంలో పత్రికలు లేకుంటే ప్రజలకు రక్షణ లేదు..!

– ఏపియుడబ్ల్యుజె హొళగుంద మండల గౌరవ అధ్యక్షులు అమీర్‌సాబ్

**హొళగుంద,నవంబరు 16,ప్రభాతవార్త :** సమాజంలో పత్రికలు లేకుంటే ప్రజలకు రక్షణ లేదని ఏపియుడబ్ల్యుజె హొళగుంద మండల గౌరవ అధ్యక్షులు అమీర్‌సాబ్,అధ్యక్షులు చిన్నహ్యాట నాగరాజులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం హొళగుంద మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ ఆద్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ పాత్రికేయులు ఆలూరు వార్త ఆర్‌సి ఇంచార్జ్ హెచ్ విరుపాక్షి,సాక్షి విలేకరి నాగప్పలను శాలువా కప్పి పూలమాలలతో గ్రామ సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపాపతి,ఉపసర్పంచ్ మీనాక్షమ్మ భర్త దొడ్డబసప్పలు ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉంటూ అనునిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. పత్రికారంగంలో పనిచేస్తున్న పాత్రికేయులందరికి జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి రవికాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె నాగరాజుగౌడ్,సహాయ కార్యదర్శి బి మహబూబ్ భాషా,ఎం ముదుస్సర్,కోశాధికారి మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలుకు న్యాయ రాజధానితో రాయలసీమ అభివృద్ధి

– ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొడతాం : ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి

**మంత్రాలయం,నవంబర్ 16,ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా కర్నూలుకు న్యాయ రాజధానితో రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.బుధవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో వికేంద్రీకరణకు మద్దతుగా వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ముందుగా ఎంఎల్ఏకు వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరంరాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడిక ఒప్పందం ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్దే ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు.కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు పోరాటం చేస్తామన్నారు.ప్రతిపక్షాల ఆరోపణలను తప్పకుండా తిప్పికొడతామన్నారు.రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రం కోల్పోయిన పరిస్థితి మరోసారి రాకూడదనే మూడురాజధానుల బిల్లుకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని పేరుతో పాదయాత్ర చేయడం పెద్ద బూటకమన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ది చెబుతారని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,జెఏసి నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మురళిరెడ్డి,రామ్మోహన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మాధవరం రామకృష్ణారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, విజయీంద్రరెడ్డి,రవీంద్రరెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

**పత్తికొండ,నవంబరు 16,ప్రభాతవార్త :** జర్నలిస్టులకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తహశీల్దార్ విష్ణుప్రసాద్‌ను కోరారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విష్ణుప్రసాద్‌కు జర్నలిస్టులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు,ఏపిడబ్ల్యుజెఎఫ్ తాలుక కార్యదర్శి మద్దూరు రాముడు,నరేష్‌యాదవ్,మధులు మాట్లాడుతూ పత్తికొండలో గత 10సం॥ల క్రితం కొంతమంది జర్నలిస్టులకు కర్నూలు రోడ్డు నందు వెలుగు కార్యాలయం వద్ద ఇంటి పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. ఆ తర్వాత మరి కొంతమంది జర్నలిస్టులు వృత్తిలోకి వచ్చారని అప్పటి నుండి ఇప్పటివరకు జర్నలిస్టులకు ఎటువంటి ఇంటి పట్టాలు మంజూరు చేయలేదన్నారు. జర్నలిస్టులకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని గతంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు కూడా ఇచ్చామని వివరించారు. అందువల్ల త్వరగా జర్నలిస్టులకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లికార్జున,హనుమంతు, రాముడు, నాగరాజు,నూర్‌భాషా,కౌలుట్ల,తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాదుడే..బాదుడు..కు తరలివెళ్లిన టిడిపి శ్రేణులు

**మద్దికెర,నవంబరు 16,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పత్తికొండలో బాదుడే..బాదుడు..కార్యక్రమానికి విచ్చేయడంతో మద్దికెరతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తెదేపా నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆద్వర్యంలో తలపెట్టిన రోడ్‌షోకు తెదేపా శ్రేణులు పెత్తఎత్తున తరలివెళ్లారు. టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆటోలు,బైక్‌లు,ఫోర్‌వీలర్ వెహికల్‌లో సుమారు 2వేల మంది దాకా పెద్దఎత్తున తరలివెళ్లి రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ధనుంజయుడు,మాజీ జడ్‌పిటిసి పురుషోత్తమ్‌చౌదరి, రాజన్నయాదవ్‌లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పారా రాఘవేంద్ర,పెరవలి రామాంజనేయులు,బరికి ఆంజనేయులు,మూలింటి రాముయాదవ్,చంద్రశేఖర్‌గౌడ్, లక్ష్మీనారాయణ,రంగయ్య,టైలర్ హరి,బొమ్మనపల్లి సర్పంచ్ ఆంజనేయులు,మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ అశోక్‌కుమార్,టిడిపి మండల తెలుగు యువత నాయకులు యడవలి రవీంద్రగౌడ్,న్యసరి ఉదయ్,రవితేజగౌడ్ తదితరులు తరలివెళ్లారు.

## 25న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

**దేవనకొండ,నవంబరు 16,ప్రభాతవార్త :** ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఈ నెల 25న జరిగే పార్లమెంట్ మార్చ్‌ను విద్యార్థి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి,ఏపిరైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్,సిపిఐ మండల కార్యదర్శి ఎం నర్సారావులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పార్లమెంట్ మార్చ్‌కి సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014ఎన్నికల సందర్భంలో నరేంద్రమోడీ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 8సం॥లు గడుస్తున్నా ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలనే ఊడగొడుతున్నారని మండిపడ్డారు. మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెబుతూ ప్రత్యక్షంగా,పరోక్షంగా యువకుల ఉపాధిపైన దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని,భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రత్యేక హోదా అమలు చేయాలని తదితర విద్యార్థి,యువజన రంగ సమస్యల పరిష్కారం కోరుతూ 25న పార్లమెంట్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మధుబాబు,రవికుమార్,శివశంకర్,రామాంజనేయులు,రమేష్,నరేష్,రంగడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరైతు విత్తన ధృవీకరణ తప్పనిసరి

**ఆలూరు,నవంబరు 16,ప్రభాతవార్త :** ప్రతిరైతు విత్తన ధృవీకరణ తప్పనిసరి అని ఆలూరు ఏడిఏ సునీత అన్నారు. బుధవారం ఆలూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు పొలంబడి కార్యక్రమంలో భాగంగా ఆర్‌బికె స్థాయిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విహెచ్ఏలు,ఎంపిఈఓలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏడిఏ సునీత మాట్లాడుతూ పొలంబడిలో ఉన్న రైతులకు విత్తన ధృవీకరణ తప్పనిసరిగా చేయాలని సూచించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందచేసే సంక్షేమ పథకాలు కూడా సత్వరమే అందుతాయని సూచించారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం అందించే వైఎస్సార్ రైతుభరోసా,పిఎం కిసాన్ తదితర పథకాల గురించి వివరించారు. డివిజన్‌లోని రైతులు ఎన్‌పిసిఐ లింక్ మరియు పిఎం కిసాన్‌లపై ఈకెవైసి చేసుకోవాలని సూచించారు. ఈకెవైసి చేసుకున్న వారి వివరాలన్నీ కూడా రైతుభరోసా కేంద్రాల్లో పొందుపరచాలన్నారు. అలాగే రైతులకు కావాల్సిన సదుపాయాలన్నీ కూడా ఆర్‌బికె కేంద్రాల్లో ఉన్నవ్య వసాయాధికారులను అడిగి అడిగి తెలుసుకోవాలన్నారు. అధికారులు కూడా రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు,జాగ్రత్తలు తెలియపరచాలన్నారు. అనంతరం గ్రామ సమీపంలోని రైతుల పొలంలో ఏడిఏ సునీత పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు,హొలగుంద,హొళగుంద,ఆస్పరి,చిప్పగిరి మండలాల వ్యవసాయాధికారులు వెంకటేష్‌గౌడ్,నరేంద్రకుమార్,శివశంకర్,మునెమ్మ, జయలక్ష్మి, ఆర్‌బికెల్లోని సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలి

**ఆలూరు,నవంబరు 16,ప్రభాతవార్త :** కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలని ఎంపిపి శ్రీరాములు,వైసిపి మండల కన్వినర్ వీరేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జెఏసి ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జెఏసి కన్వినర్ రామ్‌భీంనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1937లో జరిగిన శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో శాశ్వత హైకోర్టును ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 25న కర్నూలులో జరగాల్సిన ర్యాలీని విద్యార్థులు రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్వకేట్ రవి, జెఏసి సభ్యులు హొళగుంద మండల మల్లికార్జున,ఎల్లార్తి గిరి,టిపి సాయిభేష్, హొళగుంద మండల వైకాపా కన్వినర్ షఫీవుల్లా,హాలహర్వి మండల భీమప్పచౌదరి,జడ్‌పిటిసి లింగప్ప,చింతకుంట సొసైటీ చైర్మన్ అర్థగిరి శ్రీనివాసులు,లక్ష్మన్న, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**చిప్పగిరి,నవంబరు 16,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పత్తికొండ పర్యటనకు చిప్పగిరి మండలం నుండి బుధవారం ఏరూరు మీనాక్షి నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు గుమ్మనూరు అంపయ్య,దేగలహాల్ బసప్ప,బంటనహాళ్ సురేష్,దౌలతాపురం రామాంజినేయులు టిడిపి కార్యకర్తల ఆద్వర్యంలో భారీ ఎత్తున వాహనాలలో టిడిపి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు గుమ్మనూరు అంపయ్య,బంటనహాల్ సురేష్,విలేకరులతో మాట్లాడుతూ పత్తికొండలో జరిగే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమావేశానికి కార్యకర్తలతో కలిసి వెళ్తున్నట్లు తెలిపారు. ఆలూరు టీడీపీ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆద్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు టీడీపీ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలో పార్టీలో పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి,రాష్ట్ర రాజధాని నిర్మాణం కూడా చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుమ్మనూరు జయన్నతో పాటు తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## 'అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి'

**తుమ్మలపెంట(కొలిమిగుండ్ల), నవంబరు 16, ప్రభాతవార్త :** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లదేనని ఎంపిడిఓ సుబ్బరాజు పెర్కొన్నారు. బుధవారం మండలంలోని తుమ్మలపెంట గ్రామంలోని గ్రామ సచివాలంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 96 గృహాలు మంజూరు కాగా, అవి వివిధ దశల్లో నిర్మాణంలో వున్నట్లు ఎంపిడిఓ సుబ్బరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ తాహీర్‌హుస్సేన్, చివాలయ ఉద్యోగులు, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహిద్దాం


గోడపత్రికను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టరు, డిపిఆర్ఓ

**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్త:** వివిధ కళారంగాల్లో సాంప్రదాయ నృత్య రీతులైన కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం తదితర విభాగాల్లో జగనన్న రాష్ట్రస్థాయి, జోనల్‌స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. జిల్లా యువజనోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 18న పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెట్కూర్ అధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమానికి క్లాసికల్ డ్యాన్స్, క్లాసికల్ మ్యూజిక్, ఇన్సుమెంట్స్, ఫోక్‌డ్యాన్స్, ఫోక్‌సాంగ్స్. ఎలక్యూషన్, చిత్రలేఖనం, మ్యూజిక్, మిమిక్రి, ఫ్యాన్సీ డ్రస్, వయోలిన్, మోనోయాక్షన్ వంటి పోటీలు నిర్వహిస్తారు. ఈపోటీలలో ఎంపికై విజేతలకు ఈనెల 19,20,21లో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలోను, విజయవాడలోని తుమ్మలపల్లె కళాక్షేత్రంలో నిర్వహించబడును, రాష్ట్రస్థాయి విజేతలకు గ్రూప్‌కు లక్షరూపాయలు, సోలోకి రూ.50 వేలు బహుమతులు ఇవ్వబడును. ఉత్సాహవంతులైన కళాకారులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డిపిఆర్ఓ జయరావుతో పాటుపలువురు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు వాలంటీర్లకు నియామకానికి

### నేడు నోటిఫికేషన్ విడుదల

**కర్నూలు జిల్లా పరిషత్, నవంబర్ 17, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రామ, వార్డు వాలంటీర్ల నియామనానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా పరిషత్‌సిఈఓ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందించే వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకుబాధ్యతాయుతంగా, సేవా దృకృతంతో పని చేయుటకు ఆసక్తి గల అర్హులైన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనివిజ్ఞప్తి చేశారు. జిల్లాలో 113 గ్రామ, 123 వార్డు వాలంటీర్లను కలిపి యొత్తం 236 పోస్టుల నియామకానికి జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 18న నోటిఫికేషన్, 19 నుంచి 22 వరకు దరఖాస్తుల స్వీకరణ, 23న దరఖాస్తుల పరిశీలన, 24న మౌకిక పరీక్ష, 25న ఎంపికైన వాలంటీర్ల వివరాలు తెలియజేస్తామన్నారు. 26న ఎంపికైన వారికి శిక్షణా తరగతులు, డిసెంబర్ 1వ తేది నుంచి వాలంటీర్లు పని చేయుటా ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

## మన ప్రభుత్వంలో ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి

### - ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి


గడప గడప కార్యక్రమంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

**మహానంది, నవంబరు 17, ప్రభాతవార్త:** మన ప్రభుత్వంలో ప్రతిపేదవానికి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా 54వ రోజు మహానంది మండలం నందిపల్లె గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో పర్యటిస్తు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని స్వయంగా ప్రజలే చెబుతున్నారన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల కాలంలో పార్టీలకు, రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. సుమారు 1.70 వేల కోట్ల రూపాయలకు కేవలం సంక్షేమ పథకాల కోసమే ఖర్చుచేస్తుందని ఆయన అన్నారు. రెండవ పంటకు గురువారం జరిగిన నీటిపారుదల సమావేశంలో మార్చి చివరి మాసం వరకు పంటకు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15 వరకు పంటకు నీరు అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. నందిపల్లె గ్రామంలో ఎకరాకు 40 నుంచి 45 బస్తాల దిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. బస్తా ధర రూ.1400 వరకు కొనుగోలు చేస్తున్నారని మంచి మద్దతు ధర కల్పించిందని అందుకు ఎమ్మెల్యేను సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు రైతులు నాగలి బహుకరించారు. గడప గడపకు కార్యక్రమంలో మంచి అదరణ లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఎంపిపి యశ్వశినిరెడ్డి, మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, గోపవరం పుల్లయయాదవ్, శరబారెడ్డి, బండి శ్రీనివాసులు, మహానంది తహశీల్దారు జనార్థన్‌శెట్టి, ఎంపిడి శివనాగజ్యోతి, మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్‌లైన్ మోసాలు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి


నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల, నవంబరు 17, ప్రభాతవార్త:** జిల్లాలో చీటింగ్ కేసులు, అన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమాచారాన్ని ఏవరితో పంచుకోవద్దని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో నంద్యాల-ఆత్మకూరు సబ్‌డివిజన్‌కు సంబంధించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2020 సంవత్సరానికి ముందు నమోదు అయిన కేసుల ఫైల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు త్వరగా ముగించాలని అదేశించారు. రాత్రి సమయంలో పోలీసు అధికారులు గస్తీ తిరగాలని, వాహనాలకు సైరన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. బీట్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రతిపోలీస్‌స్టేషన్‌పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో, రహదారాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని వీటివల్ల నేరాలు నియంత్రించవచ్చని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పోక్సో కేసులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని దర్యాప్తు ముగించి చార్జీషిట్ దాఖలు చేయాలని అదేశించారు. స్టేషన్‌లో రాజీ అయ్యేకేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలన్నారు. మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్, గుట్కా మొదలైన అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్‌రమణ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ వై శృతి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సెబ్ దాడుల్లో పట్టుబడిన వాహనాలు వేలం

### - వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.5.74 లక్షలు ఆదాయం..



**కోసిగి, నవంబరు 17, ప్రభాతవార్త :** అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వివిధ ద్విచక్ర వాహనాలను సెబ్ జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీధర్‌రావు సమక్షంలో గురువారం సెబ్ అధికారులువేలం వేసారు.. స్థానిక సెబ్ సర్కిల్ కార్యాలయ ఆవరణంలో సెబ్ సిఐ సృజన్‌బాబు ఆధ్వర్యంలో అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వాహనాలలో 39 ద్విచక్ర వాహనాలను వేలం వేయడం జరిగింది.. వేలం పాటల్లో పలువురు పాల్గొని వేలం పాటలు పాడారు.. ఈ వేలం పాటల్లో 17 ద్విచక్ర వాహనాలు మాత్రమే వేలం పాటల్లో పాడురు.. మిగతావి అలాగే ఉంచడం జరిగింది.. ఇక ఈ వేలం పాటలకు సంబందించి జిఎస్‌టితో కలిపి ప్రభుత్వానికి రూ.5 లక్షల 74వేల 660లు వచ్చినట్లు అధికారులు తెలిపారు..ఈ వేలం కార్యక్రమంలో సెబ్ ఎస్ఐ రవికుమార్, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు తండ్రి మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, నవంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం కాపులపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పానుగంటి వెంకటేశ్వర్లు తండ్రి పానుగంటి గుర్రప్ప(85)బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం కాపులపల్లె వెంకటేశ్వర్లు స్వగృహానికి చేరుకుని గుర్రప్ప భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వెంకటేశ్వర్లను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కాపులపల్లె గ్రామ వైసీపీ నాయకుడు వెంకటేశ్వర్లు కాటసాని కుటుంబానికి అత్యంత ఆప్తుడని అలాంటి వెంకటేశ్వర్లకు పితృవియోగం జరగడం చాలా బాధాకరమన్నారు. వెంకటేశ్వర్ల కుటుంబానికి కాటసాని కుటుంబం అండదండలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే వెంట వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, కాపులపల్లె కాటసాని రామకృష్ణారెడ్డి, కొత్తపేట సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ, సూరా కిశోర్, నవ్యశ్వరరెడ్డి, సంద్ర నారాయణ, రఘురాముడు, తోకల నారాయణ, కొండారెడ్డి, పుల్లయ్య ఉన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు


పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న చెన్నబసప్ప

**కౌతాళం, నవంబర్17, ప్రభాతవార్త ;** ఉరుకుంద ఈరన్నస్వామి మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ఆధ్వర్యంలో గురువారం 30 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. పార్టీలోకి చేరిన వారికి ఆయన కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ విధివిధానాలు నచ్చి పార్టీలోకి చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతుసంఘం నాయకులు వెంకటపతిరాజు, కాశీవిశ్వనాథ్, మంజునాథ్, డాక్టర్ రాజానంద్, సిద్ధు, రాజబాబు, మూకన్న, వీరేష్, గొట్టయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు మోటార్ సైకిల్ ఢీ ఒకరు మృతి



**గూడూరు, నవంబర్ 17 ( ప్రభాతవార్త ) :** కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపాడు గ్రామ సమీపంలో గురువారం ఆర్టీసీ బస్సు మోటార్ సైకిల్‌ని ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గూడూరుకు చెందిన తెలుగు పరుశురాముడు భార్య మౌనిక భర్తతో గొడవ పడి మనస్థాపం చెంది పురుగుల మందు సేవించింది. దీనిని గమనించిన అత్త మున్నారమ్మ చుట్టు పక్కల వారిని పిలిపించి చికిత్స కోసం మోటార్ సైకిల్‌పై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా పెద్దపాడు సమీపంలో వీరిని కర్నూలు నుంచి ఆదోని వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిళ్‌పై వెళ్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడచికిత్స పొందుతూ మున్నారమ్మ(45) మృతి చెందింది. మరో ఇద్దరి పరస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు కె.నాగలాపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

### - కుటుంబ దిక్కును కోల్పోయమని రోదించిన కుటుంబ సభ్యులు

**బేతంచెర్ల, నవంబర్17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన మునగాల రామనాయుడు(32)అనే వ్యక్తి గురువారం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. అస్వస్థతకు గురైన రామనాయుడును బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో భార్య మునగాల రామచెన్నమ్మ, ఇద్దరు కూతుర్లు, కొడుకు కుటుంబ పెద్దను కోల్పోయామని తమ దిక్కెవ్వరని రోదించడం చూపరులను కంటతడిపెట్టించింది.

## డిఇఓ కార్యాలయంలో ఎడిగా బాధ్యతలు


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎడి

**నంద్యాల విద్య, నవంబరు 17, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాగా ఏర్పడి 8 నెలలు కావస్తున్నా కార్యాలయాల్లో పరిపాలన పరంగా అనేక ఇబ్బందులు అధికారులు ఎదుర్కొంటున్నారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంటు డైరెక్టరుగా ఉన్న ఎం అనురాధను జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అధిక పనిభారం ఎక్కువ అవడంతో అనేక సమస్యలు ఎక్కువ అయ్యాయి. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ చొరవ తీసుకొని నంద్యాల డిఇఓ కార్యాలయానికి ఎడి-2 పోస్టుకు గోపాల్ అనే వ్యక్తి బదిలీపై రావడంతో గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా డిఇఓ అనురాధ మాట్లాడుతూ కార్యాలయంలో పనులు వేగవంతం అయ్యేందుకు ఉద్యోగులు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలలకు రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు ఆదేశాల మేరకు జిల్లా సైన్స్ ఫేర్ నిర్వహించాలని అదేశించారు. యూపి హైస్కూల్ పాఠశాలల్లో ఈనెల 22,23 తేదిల్లో మండలస్థాయిలో డిసెంబరు 12,13 తేదిల్లో జిల్లా కేంద్రంలో జనవరి 27,28 తేదిల్లో రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 27,28 తేదిల్లో సైన్స్‌ప్రదర్శనలు నిర్వహించాలని అందుకు అనుగుణంగా హెచ్ఎంలు వ్యవహరించాలని ఆమె అదేశించారు.

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**కౌతాళం, నవంబర్17, ప్రభాతవార్త ;** బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కమ్మతోట రామకృష్ణను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదోని డివిజన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రియు ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కమ్మతోట రామకృష్ణను హౌస్ అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తంరెడ్డి ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమం అడ్డుకుంటారని ముందస్తుగా కౌతాళం పోలీసులు వారిని హౌస్ అరెస్టు చేశారు. బీజేపీ కౌతాళ: మండల అధ్యక్షులు వెంకన్న, బీజేపీ ప్రధాన కార్యదర్శి రామచంద్ర, బాబు, గంగప్ప, హాల్వి బీజేపీ నాయకులు మహబూబ్‌బాషాలను హౌస్ అరెస్టు చేశారు.

## అప్పు తీసిన ఉసురు..

### - అప్పులు తీర్చలేక గుండెపోటుతో రైతు మృతి..


మృతి చెందిన తాయన్న

**కోసిగి, నవంబరు 17, ప్రభాతవార్త :** దేశానికి రైతే రాజు అంటూ కేవలం అనుకోవడమే తప్పా చాలా చోట్ల రైతుకు కనీస ఆసరా కలుగడం లేదు..పొలాలను నమ్మి సర్వం త్యాగం చేస్తే అలాంటి రైతు చేసిన అప్పులు తీర్చలేక అప్పుల బాధ అధికం కావడంతో గుండె పగిలి మృతి చెందాడు. అంతేకాక పొలం కోసం తాను చేసిన అప్పులు తీర్చేందుకు తన భార్య ముత్తమ్మను పిల్లలను ఇతర ప్రాంతాలకు వలస పంపించాడు.. కానీ ప్రభుత్వం మాత్రం రైతులకు చేసింది శూన్యమని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇదే తరహాలో గుండెపోటుతో రైతు మృతి చెందిన సంఘటన గురువారం కోసిగి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు పరిశీలిస్తే.. కోసిగి గ్రామానికి చెందిన కిందిగేరి తాయన్న(47) అనే రైతు దుద్ది గ్రామ సమీపంలోని వోరుగట్టు వద్ద తనకున్న ఒకటిన్నర ఎకరాల పొలంతో పాటు మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని కొనసాగిస్తున్నాడు. భార్య ముత్తమ్మ, ముగ్గురు ఆడపిల్లలతో పాటు ఇద్దరు మగ పిల్లలతో కలసి కాలం గడుపుతున్నాడు. మరి కొంత అప్పు చేసి ఏదోలా ముగ్గురు ఆడపిల్లలకు వివాహం జరిపించాడు. ప్రకృతి వైపరిత్యా పంటలు పండక పోవడంతో తన పొలంలో పంటలు పండక పోగా అందుకు చేసిన అప్పులు అలాగే మిగిలాయి. తనకు పొలంపై ఉన్న మమకారంతో వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. సకాలంలో నీరు అందకపోగా వేసిన పత్తి పంట చేతికి రాలేదు. పొలంలోనే పత్తి పంట వాడిపోయింది.. ఇక అప్పుల బాధ అధికమయింది. నమ్మిన భూమాత తనను కనికరించలేదని, అప్పుల వారికి సమాధానం చెప్పుకోలేక మనస్థాపానికి గురై గుండెపోటు రావడంతో పొలంలోనే కుప్పకూలాడు. అయితే ముందు రోజే తన భార్యను పిల్లలను వలస పంపించాడు.. ఒక్కడే పొలం పనులు చేసుకుంటున్న తరుణంలో గుండెపోటు రావడం జరిగింది.. ఇతని పరిస్థితిని గమనించిన పక్కవారు చికిత్స నిమిత్తం తరలించేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపింది. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడం, భూమాత సహకరించక పోవడంతో తన భర్త మృతి చెందాడని ముత్తమ్మ కన్నీరు మున్నీరు అయింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి రైతుల పట్ల దృష్టి సారించి సహాయం అందించాలని గ్రామస్థులు కోరారు.

## రౌడీ పాలన కూల్చి వేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు..!


మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు

**ఆదోని లీగల్, నవంబరు 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రౌడీ పాలనను కూల్చి వేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని సీనియర్ న్యాయవాది, వాల్మీకి, బిసి సంఘాల తెలుగు రాష్ట్రాల నాయకుడు వీరన్ననాయుడు అన్నారు. బుధవారం బాదుడే..బాదుడు..కార్యక్రమంలో భాగంగా ఆదోని పట్టణానికి విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును వీరన్ననాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరన్ననాయుడు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం నుండి కుల రాజకీయ సమీకరణాల గురించి చంద్రబాబుకు వినతిరూపంలో విన్నవించినట్లు తెలిపారు. 2024శాసనసభ ఎన్నికల్లో మీరు దయతలచి తెలుగుదేశం పార్టీ నుండి తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ఆలూరు నియోజకవర్గ ప్రజలు, వాల్మీకులు, బిసిలు కచ్చితంగా ఆదరిస్తారన్నారు. తాను గతంలో గతంలో విద్యార్థి సంఘాలలో తెలుగు రాష్ట్రాల్లో క్రియాశీలకంగా పనిచేయడం జరిగిందన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు, బిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పనిచేసిన అనుభవం ఉందన్నారు. అలాగే బిసి సంఘం మరియు వాల్మీకి సంఘం నాయకుడిగా తెలుగు రాష్ట్రాలలో పనిచేయడం జరిగిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో తనకు బిసి, వాల్మీకి వర్గాలలో మరియు కుల, ప్రజాసంఘాలలో తనకు బలమైన మద్దతు ఉందన్నారు. తకు ఒక్క అవకాశం కల్పించి ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే టిడిపి పార్టీ నుండి గెలుపొంది వెనుకబడిన ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తానన్నారు. అలాగే వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఆయన కోరారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందచేశారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, నవంబర్17, ప్రభాతవార్త:** పార్టీలకు, కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటింటికి వెళ్లి జగనన్న మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా అర్హులైన లబ్దిదారులకు ఏదైనా కారణాలతో సంక్షేమ పథకాలు రాలేదని తెలిస్తే వారికి సంక్షేమ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏ గ్రామంలో నిర్వహించినా ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులు ప్రజల వద్దకు వెళ్లేవారని అలా కాకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రాజకీయంలో కూడా అనుహ్యా మార్పులను తీసుకురావడం జరిగిందని అందులో భాగంగానే ఓట్లు వేసిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, వారి సమస్యలను తెలుసుకోవడానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను వారి నుంచే స్వయంగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటే మళ్లీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లె సర్పంచ్ వై.వెంకట్రామిరెడ్డి, ఎంపిటిసి రాముడు, నాయక్, పెద్ద తిమ్మయ్య, మాజీ సర్పంచ్ గోపాల్, విద్యాకమిటీ చైర్మన్ మధు, కుళాయిరెడ్డి, ఉప్పరి నెహ్రూ, మద్దిలేటి, అంబటి వెంకటసుబ్బారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాంగోపాల్, జి.గోపాల్, శ్రీను, బాలరాజు, మాదిగ శీలయ్య, సూరన్న, రంగన్న, పెద్దరంగన్న, చిన్నరంగన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, బోయ మధు, బోయ నాయుడు, ఆదిమూలపు సుంకన్న, ఆదిమూలపు చిన్న సుంకన్న, ఎర్రబాలి సుంకన్న, జలుగుదుబ్బ రంగన్న, వై.బాలస్వామి, ఎన్.ఓబులేసు, వై.పెద్దమద్దిలేటి, గొల్ల పెద్దన్న, శేఖర్, చిన్నతిమ్మయ్య, మద్దిలేటి, మాదిగ తిరుపాలు, ఎంపిడివో ఏ.శివరామయ్య, మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆందోళన చేసే హక్కు లేదా : సిపిఐ



**డోన్, నవంబర్17, ప్రభాతవార్త :** డోన్ పట్టణ పరిధిలోని రుద్రాక్షగుట్టలో సిపిఐ ఆధ్వర్యంలో లబ్దిదారులు వేసుకున్న బేస్‌మట్టాలను గత కొన్ని రోజులుగా అధికార పార్టీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రొక్లెయిన్‌లతో కూల్చడం జరిగింది ఆ సంఘటనలను తీసినటువంటి చిత్రాలను ప్లెక్సీ రూపంలో డోన్ పట్టణంలో కట్టడం జరిగింది. అయితే అధికారులు ఫ్లెక్సీలు మంత్రికి వ్యతిరేకంగా ఏర్పాటుచేశారని దౌర్జన్యంగా తొలగించడం భావప్రకటన స్వేచ్ఛని కాలరాయడమేనా అని సిపిఐ నంద్యాల జిల్లా ఇంచార్జ్ రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కే.రాధాక్రిష్ణ డిమాండ్ చేశారు. స్థానిక డోన్ మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు నిష్పక్షపాతంగావ్యవహరించాలని అంతేగాని అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ కార్యకలాపాలు నిర్వహించడం తగదని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్‌కు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, మండల కార్యదర్శి పులిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాదుడే-బాదుడు టీడీపీ కార్యక్రమానికి న్యాయవాదుల సంఘీభావం


మాజీ సీఎం చంద్రబాబునాయుడిని కలిసి ఆదోని న్యాయవాదులు

**ఆదోనిలీగల్, నవంబర్17, ప్రభాతవార్త ;** రాష్ట్రవ్యాప్త తెలుగుదేశం పార్టీనిర్వహించిన 'బాదుడే బాదుడే' కార్యక్రమానికి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆదేశాల మేరకు ఆదోని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.ఆర్.మల్లికార్జున ఆధ్వర్యంలో ఆదోని న్యాయవాదులు సంఘీభావం తెలిపారు. టీడీపీ లీగల్ సెల్ ఎగ్జిక్యూటివ్స్ సభ్యులు సూచనలు మేరకు గురువారం స్థానిక చేకూరి ఫంక్షన్హాలులో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును కలిసి రోడ్‌షో కార్యక్రమానికి న్యాయవాదులు సంఘీభావం ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ఏపీ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ఆర్.మల్లిఆర్జున తెలిపారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారం చేపట్టినా ప్రజా సంక్షేమం ప్రధాన ఎజెండా అన్నారు. ప్రజా పరిపాలన కల్తీ లేకుండా అభివృద్ధి చేపడితే తిరుగులేదన్నారు. దేశాభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధి కూడా ప్రధానమన్నారు. ఈ కార్యక్రమలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గిరిధర్, సీనియర్ న్యాయవాదులు సుందర్‌సింగ్, నాగేంద్రప్ప, వీరన్ననాయుడు, పద్మదేశావ్, మణికుమార్, రామేశ్వరి, హనుమేష్, రవిస్వామి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..!

### - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**పత్తికొండ, నవంబరు 17, ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, తమ వైసిపి ప్రభుత్వ హయాంలో మూడున్నర సంవత్సరాల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..?అని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సవాల్ విసిరారు. గురువారం పట్టణంలో ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహిళా ఎమ్మెల్యే అని చూడకుండ నిన్ను ఎవరు కాపాడుతారు అంటూ మాట్లాడటం 40ఏళ్ల ఇండస్ట్రీ అని చెపుకునే చంద్రబాబుకు సిగ్గు అనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు. నన్ను కాపాడుకునేందుకు పత్తికొండ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఆమె ఘాటుగా బదులిచ్చారు. ప్రజలు, కార్యకర్తల అండతోనే సంక్షేమ పాలన అందిస్తున్నామని, గతంలో మీలాగా అధికార దుర్వినియోగానికి ఎక్కడా పాల్పడలేదని చెబుతూ తన భర్త దారుణ హత్య ఉదంతాన్ని అప్పట్లో పోలీసులు అనుసరించిన వైఖరిని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వివరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణదాస్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైసిపి జిల్లా కార్యదర్శి కారం నాగరాజు యాదవ్, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 'బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్ చోరీ ..'

**కొలిమిగుండ్ల, నవంబరు 17, ప్రభాతవార్త :** మండలంలోని ఇటిక్యాల గ్రామ సమీపంలోని కోనాపురం నారపురెడ్డి నాపరాళ్ల పరిశ్రమలో పార్క్ చేసి వుంచిన బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్ చోరీకి గురి కావడం కొలిమిగుండ్ల మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్ల మండలం మీర్జాపురం గ్రామానికి చెందిన బోయ రంగస్వామి కోనాపురం నారపురెడ్డి నాపరాళ్ల పరిశ్రమలో పని చేస్తున్నారు. దినచర్యలో బాగంగా మంగళవారం కూడా నాపరాళ్ల పరిశ్రమలో పనికి వచ్చి, తిరిగి రాత్రి బజాజ్ పల్సర్ బైక్‌ను నాపరాళ్ల పరిశ్రమలోనే పార్క్ చేసి, మరో వాహనంలో మీర్జాపురం వెళ్లాడు. అయితే బుధవారం తిరిగి పరిశ్రమకు వచ్చి చూడగా మోటార్‌సైకిల్ కనిపించలేదని, కూళీలను, ఇతరులను అడిగినా బైక్ అచూకీ లెలియలేదని బాధితుడు రంగస్వామి పెర్కొన్నాడు. దీంతో మోటార్‌సైకిల్ చోరీకి గురైనట్లు గుర్తించి, కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. బైక్ విలువ సుమారు రూ.1లక్షకు పైగా వుంటుందని బాధితుడి వాపోయాడు.

## పేదలపై పోలీస్ జులుం మంచిది కాదు : టిడిపి



**డోన్, నవంబర్17, ప్రభాతవార్త :** డోన్ పట్టణ పరిధిలోని రుద్రాక్షగుట్టలో పట్టాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న వారిపై అధికార పార్టీ నాయకులు మాటలు విని పోలీసులు దురుసుగా ప్రవర్తించడం తగదని తెలుగుదేశం పార్టీ డోన్ నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఆందోళనలు చేసే హక్కు అందరికి ఉంటుందని దీన్ని కాలరాయడం పోలీసులను అడ్డుపెట్టుకొని చేయడం మంచి పద్దతి కాదని ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వలసలరామక్రిష్ణ, మురళీక్రిష్ణగౌడ్, విజయభట్టు తదితరులు పాల్గొన్నారు.

